సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 12 | జూలై | 2024 | పేజీలు : 10



## ముఖ్యమంత్రిని కలిసిన కుడా చైర్మన్ ఇనగాల



2 లో



4 లో

## విరోధిని మాతగా అమ్మవారు

శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఆరవ రోజు కు చేరుకున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలు

నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

ఆలోచన బాగా ఉన్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవు

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంగణంలో నగర మేయర్, జిల్లా కలెక్టర్, జిడబ్ల్యూఎంసి కమిషనర్, డీఎఫ్ఓ లతో కలిసి వన మహోత్సవంలో మొక్కలు నాటిన మంత్రి కొండా సురేఖ



# వన మహోత్సవంలో జిల్లాను అగ్రగామిగా నిలబెడదాం

వరంగల్ టౌన్ , జూలై 11, మేజర్ న్యూస్: వన మహోత్సవంలో అందరి భాగ్యస్వామ్యంతో విరివిగా మొక్కలు నాటి జిల్లాను అగ్రగామిగా నిలబెడదామని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. గురువారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వరంగల్ మహానగరక పాలక సంస్థ, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ పట్టణంలోని లేబర్ కాలనీ ఈ ఎస్ ఐ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ లతో కలిసి మంత్రి కొండా సురేఖ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఇంటింటికి మొక్కలు నాటుటకు గాను మంత్రి కొండా సురేఖ మొక్కలను పంపిణీ చేశారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ 75 ఏళ్ల క్రితం అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేయం మున్షి వనో మహోత్సవ కార్యక్రమాన్ని మిగతా 2లో..

గురుకుల పాఠశాలలో బిల్డింగ్‌పై నుండి కింద పడిన

## విద్యార్థినికి తీవ్ర గాయాలు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరిస్థితి విషమం..?



2 లో

## గంజాయి నుండి యువతను కాపాడుకుందాం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



8 లో

## బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం సరిగా లేకనే రాజకీయ వలసలు

కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకు పోయింది

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



5 లో

## ప్రేమోన్మాది చేతిలో భార్యాభర్తలు దారుణ హత్య...!

ప్రియురాలి కుటుంబం పై తల్వార్ తో దాడి

ప్రియుడి చేతిలో ప్రియురాలి తల్లిదండ్రులు మృతి

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రియురాలు, ఆమె సోదరుడు

అర్ధరాత్రి ఉలిక్కిపడిన 16 చింతల తండా

నిందితుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని తండావాసుల డిమాండ్

2 లో







# వన మహోత్సవంలో జిల్లాను

# అగ్రగామిగా నిలబెడదాం



మొదటి పేజీ తరువాయి..

ప్రారంభించారని అప్పటి నుండి ప్రతి సంవత్సరం జులై మొదటి వారంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి గుర్తు చేశారు. పచ్చదనం పెంచడంలో ప్రజలను ప్రోత్సహించి మొక్కలు నాటడంలో భాగ్య స్వాములు చేస్తూ పర్యావరణ పరిరక్షణ, అటవీ సంపద వృద్ధి చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.గత నెల 29వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వన మహోత్సవం వజ్రోత్సవ లోగో ఆవిష్కరించి ఈ కార్యక్రమానికి మన జిల్లా నుండే శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరం 20 కోట్ల మొక్కలు లక్ష్యమని, జిల్లా లక్ష్యం 24 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లా మొక్కలు నాటడంలో రెండో స్థానంలో ఉందని, ప్రథమ స్థానానికి చేరుటకు కృషి చేయాలన్నారు. రావి, వెదురు, మర్రి, చిందుగా ,నేరేడు, ఉసిరి, చింతా, వేప మొదలగు 12 ఫీట్ల ఎత్తుగల మొక్కలను పంపిణీ చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. రైతులకు శాండల్ వుడ్ వెదురు ఈత ఆగ్రో ఫారెస్ట్రీ కింద పెంచుకొనుటకు మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఆలోచన బాగా ఉన్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కోతులు అడవులకు పోవాలంటే అడవిలో పండ్ల మొక్కలు విరివిగా నాటాలని అడవి శాఖ అధికారులకు




ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మానవునికి కూడా ముప్పు వాటిల్లుతుందని, ప్రజలకు చైతన్యం కల్పించే విధంగా డాక్యుమెంటరీని రూపొందిస్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ నిర్మూలించడంలో మార్పు స్వయంగా మన నుండే రావాలని, వివిధ వాణిజ్య దుకాణాల యజమానులతో సమావేశమై ప్లాస్టిక్ నియంత్రణ పట్ల వారిని జాగృతం చేసి అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరలో గ్రేటర్ వరంగల్ పరిధిలో యువకులు స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను కోరారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు నేడు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వెయ్యి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. గత మార్చి నెలలో మంత్రి కొండా సురేఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వరంగల్ పట్టణంలో కార్యక్రమాన్ని




చేపట్టడం జరిగిందన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని 12 ఫీట్ల ఎత్తు గల మొక్కలను పంపిణీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం నిరంతర ప్రక్రియని, చెట్లు నీడనివ్వడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయన్నారు. బర్త్డే ఈవెంట్ల సందర్భంగా ఇళ్లలో పిల్లలచే మొక్కలు నాటించేలా చిన్నప్పటి నుండే అలవాటు చేయించాలన్నారు. గ్రేటర్ వరంగల్ ఆధ్వర్యంలో సెంట్రల్ మీడియన్, అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ , ప్రభుత్వ ఖాళీ స్థలాలలో, చెరువులు, కుంటలలో పర్యావరణ పరిరక్షణతో పాటు, ఆక్రమణకు గురి కాకుండా ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటడం చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వజ్రోత్సవం వనమహోత్సవం కార్యక్రమం గత 75 సంవత్సరాలుగా చేస్తున్నామని, ఇది ఒక నిర్విరామమైన యజ్ఞం అన్నారు. మొక్కల ప్రాముఖ్యత జీవన విధానం మా భారతీయ సంస్కృతిలో ఉందని, ఈ యజ్ఞాన్ని ఇలాగే కొనసాగిస్తూ వృక్ష సంపదను పెంచుతూ బయోడైవర్సిటీ పెంచుతూ, పర్యావరణ కాలుష్య సమస్యలు అధిగమిస్తూ సుఖంగా జీవనం సాగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు మంత్రి , మేయర్, కలెక్టర్, డిఎఫ్ ఓ, కమిషనర్ అందరితో కలిసి వన మహోత్సవ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్, డిఎఫ్ ఓ మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వస్కుల బాబు, సురేష్ జోషి, మరుపల్ల రవి, రామ తేజస్వి శిరీష్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, బల్దియా, అటవీ, ఈఎస్ఐ ఆసుపత్రి అధికారులు, మెప్మా అధికారులు, ఆర్పీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమోన్మాది చేతిలో భార్యాభర్తలు దారుణ హత్య...!

చెన్నారావుపేట జూలై 11 (సూర్య మేజర్ న్యూస్): ప్రేమోన్మాది చేతిలో భార్యాభర్తలు ఇద్దరు దారుణ హత్యకు గురి కాగా ప్రియురాలు, ఆమె సోదరుడు తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని 16 చింతల తండా గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... ఇదే తండాకు చెందిన బానోతు శ్రీనివాస్ (40)- సుగుణ (35) దంపతులకు కూతురు దీపిక, కుమారుడు మదన్ లాల్ ఉన్నారు. దీపిక ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. కుమారుడు మదన్ లాల్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వీరిది అతి నిరుపేద వ్యవసాయ కుటుంబం. కాగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన మేకల నాగరాజు(బన్ని) ఆటో డ్రైవర్ తో దీపిక ప్రేమలో పడింది. గత నవంబర్ నెలలో వీరిద్దరూ చెప్పా పెట్టకుండా వెళ్ళిపోయి కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. జనవరిలో వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం, కుటుంబ కలహాల నేపథ్యంలో ఇద్దరి మధ్య మనస్పర్ధలు వచ్చి విడిపోయారు. అంతేకాక స్థానిక చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. అనేకమార్లు పెద్దమనుషుల మధ్య పంచాయతీలు కూడా నిర్వహించారు. పెద్ద మనుషులు ఒకరి జోలికి ఒకరు వెళ్లకుండా ఉండాలని పంచాయతీ తీర్మానాలు కూడా చేశారు. అప్పటినుండి ప్రియురాలు దీపిక కుటుంబం పై పగ పెంచుకున్న నాగరాజు బుధవారం అర్ధరాత్రి ప్రియురాలి కుటుంబం పై తల్వార్ తో దాడికి పాల్పడ్డాడు. 16 చింతల తండ గ్రామంలో ఆరు బయట నిద్రిస్తున్న ప్రియురాలు తల్లిదండ్రులు బానోతు శ్రీనివాస్, సుగుణల పై తల్వార్ తో దాడికి పాల్పడ్డాడు. ఇంట్లో నిద్రిస్తున్న ప్రియురాలు దీపిక ఆమె సోదరుడు మదన్ లాల్ తన తల్లిదండ్రులపై దాడి చేస్తుండగా బయటికి రాగా వారిపై కూడా దాడికి పాల్పడ్డాడు. దీంతో సుగుణ అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీనివాస్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందాడు.







ప్రియురాలు దీపిక, తన సోదరుడు మదన్ లాల్ లకు తీవ్ర గాయాలు కాగా తండావాసులు గమనించి హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తండా వాసుల ద్వారా జంట హత్యలు జరిగాయన్న విషయం తెలుసుకున్న చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ పోలీసులతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని ఆధారాలను సేకరించారు. అదేవిధంగా వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, నెక్కొండ సిఐ చంద్రమోహన్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి హత్య జరిగిన సంఘటన పై ఆరా తీశారు. పూర్తి వివరాలను సేకరించారు. తల్వార్ తో హత్య చేసిన నిందితుడు మేకల నాగరాజు (బన్ని) పరారీలో ఉన్నాడని పోలీసుల ఆధ్వర్యంలో గాలిస్తున్నామని మృతదేహాలకు పంచనామా నిర్వహించి నర్సంపేట పోస్టుమార్టం కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాల వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు, తండావాసులు రోదిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది.

అంతేకాక 16 చింతల తండా గ్రామంలో దంపతుల జంట హత్య జరగడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

### పోలీసుల అదుపులో నిందితుడు

పోలీసుల అదుపులో దారుణ హత్యకు పాల్పడ్డ నిందితుడు మేకల నాగరాజు (బన్ని) ఉన్నట్లు తెలుస్తుంది. నాగరాజు హత్య చేయడానికి ఎక్సెల్ ద్విచక్ర వాహనం పై 16 చింతల తండ గ్రామానికి వచ్చాడని సంఘటన స్థలం వద్ద అతని చెప్పులు, చేతి గడియారం వదిలి వెళ్లడంతో వాటిని ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే హత్యానంతరం నిందితుడు హత్యకు ఉపయోగించిన తల్వార్ ను గుండెంగ ప్రభుత్వ పాఠశాల వరండాలో వదిలి తెల్లవారేసరికి పాఠశాలలోనే నిద్రించాడని స్థానికులు గమనించి పోలీసుల కు సమాచారం అందించడంతో పోలీసులు ప్రభుత్వ పాఠశాల వద్దకు వెళ్లి హత్యకు ఉప యోగించిన తల్వార్ ను స్వాధీనం చేసుకొని నిందితుడు మేకల నాగరాజు (బన్ని)ని అదుపు లోకి తీసుకొని నెక్కొండ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారని అక్కడి నుండి మళ్ళీ హ నుమ కొండ పోలీస్ కమిషనరేట్ కార్యాల యానికి తీసుకువెళ్లి విచారిస్తున్నట్లు సమాచారం.

### అర్ధరాత్రి ఉలిక్కిపడ్డ 16 చింతల తండ

అర్ధరాత్రి వేళలో ప్రేమోన్మా ది చేతిలో ఇద్దరు దంపతులు హత్యకు గురికాగా ప్రియురాలు, ఆమె సోదరుడు తీవ్ర గాయాల పాలై ప్రాణాలతో బయటపడిన విషయం తెలియడంతో 16 చింతల తండ గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అర్ధరాత్రి వేళలో జంట హత్యలు కావడంతో తండావాసులు భయాందోళనకు గుర య్యారు. అంతేకాక భార్యాభర్తలిద్దరిని హత్య చేసి, ప్రియు రాలు, ఆమె సోదరుడి పై హత్యాయత్నానికి ప్రయత్నించిన నిందితుడు మేకల నాగరాజు (బన్ని)ని పోలీసులు కఠినంగా శిక్షించి మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని తండావాసులు, కుటుంబ సభ్యులు, బంధువులు డిమాండ్ చేశారు.

## గురుకుల పాఠశాలలో బిల్డింగ్‌పై నుండి కింద పడిన విద్యార్థినికి తీవ్ర గాయాలు

కేసముద్రం, జూలై 11, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో బిల్డింగ్ పై నుండి కింద పడిపోయిన సంఘటనలో పవిత్ర అనే విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే... పవిత్ర అనే విద్యార్థిని రెసిడెన్షియల్ పాఠశాలలో 9వ,తరగతి చదువుతుంది. వారం రోజుల క్రితం హాస్టల్ నుండి తన ఇంటికి వెళ్లిన విద్యార్థినిని బుధవారం తన తండ్రి ముని తీసుకువచ్చి హాస్టల్ లో వదిలి వెళ్ళాడు. అదే రోజు సాయంత్రం విద్యార్థిని గురుకుల పాఠశాలలోని మొదటి అంతస్తు పై నుండి కింద పడిపోవడంతో రెండు చేతులు విరిగిపోగా ముఖానికి సైతం తీవ్ర గాయాలయ్యాయి. పాఠశాల ప్రిన్సిపాల్ విషయాన్ని వెంటనే విద్యార్థిని తండ్రికి తెలియజేయడంతో పాటు చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో అక్కడనుండి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతుంది.కాగా విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అయితే విద్యార్థిని బిల్డింగ్ పై నుండి ప్రమాదవశాత్తు పడిందా...? లేక కావాలని దూకిందా...? అనేది మాత్రం ప్రశ్నార్థకంగా మారింది.తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల చైర్మన్ బొట్టు రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని గురించి ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.

## న్యాయవాదిపై దాడి హేయమైన చర్య

### విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన



ములుగు, సూర్యప్రతినిధి జూలై 10 (మేజర్ న్యూస్) : న్యాయవాదిపై దాడి చేయడం దురదృష్టకరమని, హేయమైన చర్య అని ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మసరగాని వినయ్ కుమార్, కన్నోజు సునీల్ కుమార్ లు అన్నారు. గురువారం బార్ అసోసియేషన్ ములుగు ఆధ్వర్యంలో సిద్దిపేట కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న రవికుమార్ న్యాయవాది పై పోలీస్ ఏఎస్ఐ ఉమారెడ్డి దాడి చేసి గాయపర్చి ఇబ్బందులకు గురిచేసిన పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తు న్యాయవాదులు అందరు విధులను బహిష్కరించి, ములుగు జిల్లా కోర్టు ముందు నిరసన తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముసగాని వినయ్ కుమార్, కార్యదర్శి కన్నోజు సునీల్, సీనియర్ న్యాయవాదులు వెంకటేశ్వర్ రావు, బి. సారంగపాని, బి. చంద్రయ్య, భిక్షపతి, కొండి రవీందర్, చిరంజీవి, బి.ప్రతాప్, అశోక్, రాజేందర్, విజయ, నూర్ అలీ, మాధవశంకర్, కుమారస్వామి, మహిళ న్యాయవాదులు కొడెపాక సుష్మిత, అర్చన, నవత, రజిత, మానస తదితరులు పాల్గొన్నారు.

### ముప్పనపల్లి సహాయనిధి ఆధ్వర్యంలో

## యువ క్రీడాకారునికి ఆర్థిక సహాయం



కన్నాయిగూడెం, జులై 11(మేజర్ న్యూస్ సూర్య): కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంకు చెందిన బొమ్మరాజు శివాజీ ఇటీవల జైపూర్ లో జాతీయ స్థాయిలో జరిగిన హాండ్ బాల్ పోటీలో నిలిచి, జోర్డాన్ రాజధాని అమ్మన్ లో త్వరలో జరగనున్న అంతర్జాతీయ హాండ్ బాల్ ఛాంపియన్ పోటీలకు ఎంపికయ్యి ములుగు జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన యువ క్రీడాకారుడు ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతుండగా ముప్పనపల్లి సహాయనిధి సభ్యులు దాతల సహాయంతో 5వేల రూపాయలు ఫోన్ పే ద్వారా ఇవ్వడం జరిగింది

## వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

### కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూరు జులై 11 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మున్సిపాలిటీ పరిధి లోని కూరగాయల మార్కెట్ ముందు ఆయుష్ అమృత్ 2.0వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు పాలకుర్తి నియోజక వర్గ శాసన సభ్యురాలు మమిడాల యశస్వినీరెడ్డి శంకుస్థాపన చేసినారు .తొర్రూరు మున్సిపాలిటీ ప్రజల నీటి అవసారాలు తీర్చే టౌదుకు నిర్మాణం చేస్తున్నామని అన్నారు .కార్య క్రమం లో పాలకుర్తి నియోజక ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ప్రజల అవసరాలు త్వీర్చట మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్య మన్నారు.శంకుస్థాపన కార్యమంలో మున్సిపల్ చైర్మన్ మంగళ పల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు మండల ప్రజా ప్రతినిదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం

కన్నాయిగూడెం,జులై 11(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఉమ్మడి ఏటూరునాగారం మండలంలో గత 14 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో పనిచేసి ఇటీవల జరిగిన పదోన్నతి,బదిలీలలో జిల్లాలోని వివిధ మండలాలకు పదోన్నతి బదిలీలపై వెళ్లిన టిటియు ములుగు జిల్లా సంఘ సభ్యులకు ప్రాథమిక పాఠశాల చింతగూడెంలో గురువారం రోజున వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశం కోరగట్ల రవీందర్ టిటియు ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ టీచర్స్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ







తెలంగాణ ఏర్పాటు కోసం ఉపాధ్యాయ సంఘాలతో పాటు తెలంగాణ టీచర్స్ యూనియన్ పోరాటంలో ముందుండి నడిపించిందన్నారు. టిటియు సంఘం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. సంఘం ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మాన గ్రహీతలు బండారురాజమౌళి, కొండపర్తి సదానందం, పోశెట్టిరామారావు, జగన్ కుమార్,ఆర్ ఎన్ స్వామి, పి సతీష్ కుమార్,మహమ్మద్ సర్వర్ అహ్మద్, లను శాలువాల తో ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వీటియు ములుగు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు అమీర్శెట్టి సారంగపాణి,అంగన్వాడి టీచర్ పోడెం సుజాత, ముష్కమల్ల సాంబయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బి. జే.పి.నాయకులు

తొర్రూరు జులై 11 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పట్టణం లోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఈరోజు తొర్రూరు లో బీజేపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ గార్కి అందజేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి రైతులకు అనేక హామీలను ఇచ్చి తీరా గద్దెనెక్కి ఏడు నెలలు కావస్తున్నా ఇంత వరకూ హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారు అని తెలిపారు.ఖరీఫ్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇంత వరకూ 'రైతు భరోసా 'క్రింద రైతులకు హామీ ఇచ్చిన మేరకు 15000/చెల్లించకుండా కమిటీల పేరుతో,ప్రజాభిప్రాయం పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు అని తెలిపారు.రెండు లక్షల రుణమాఫీ అంటూ రైతులతో ఓట్లేయించుకుని డిసెంబర్ 9న రైతు రుణాలు మాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి మళ్ళీ మాటమార్చి ఆగస్టు 15 అంటూ దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి కాలం వెళ్ల దీస్తూ రైతాంగాన్ని మరోసారి మోసం చేస్తున్నారు అని, కౌలు రైతులకు 15000/, వ్యవసాయ కూలీలకు 12000/ఇస్తామని హామీల మీద హామీలను గుమ్మించి అమలు చేయడం లేదని,రైతులను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ సర్కారు కు రైతుల ఉసురు తగులుతుంది అని,రేవంత్ రెడ్డి కి ప్రతిపక్ష ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీ లను, వివిధ రకాల ప్రజాప్రతినిధుల ను నయానో భయాన్నో తన పార్టీలో చేర్చుకోవడం మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద ఏమాత్రం లేదని, ఎద్దేవా



చేశారు.వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజన పథకం రాష్ట్రంలో తక్షణమే అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతు కమీషన్ ఏర్పాటు చేసి రైతులకు ఉచితంగా ఎరువులు అందించాలని,నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా, మండల, వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్, మంగళపళ్ళి యాకయ్య, గడల శేఖర్,కాగు నవీన్, గంధం రాజు, పప్పుశెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్,నూకల నవీన్,శ్రీనివాస్ చారి, శీలం శ్రీనాథ్,భాస్కరా చారి ,నాగేష్,తేజస్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపులకు కాదు నిర్మాణాత్మక ప్రజా పాలనపై దృష్టి పెట్టాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి

మరిపెడ,జూలై 11,మేజర్ న్యూస్(సూర్య):పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం మానేసి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే నిర్మాణాత్మక ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి ప్రభుత్వానికి హితవు పలికారు.మరిపెడ సిపిఐ మండల నిర్మాణ సమావేశం మల్లెపాక యాకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజారంగ సంస్థల నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేసి ప్రజా సంపదను దోచిపెడుతున్నారని కార్మికుల హక్కులను కాలరాస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లో పూర్తిగా విఫలమయ్యారని, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికి చోద్యం చూస్తూ,ఆర్ఎస్ఎస్ ఎజెండాతో ఫాసిస్ట్ పాలన వైపు అడుగులు వేయడాన్ని తీవ్రంగా విమర్శించారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మరిపెడ ను రెవిన్యూ డివిజన్ గా,మున్సిపల్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని



డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,పోగుల శ్రీనివాస్ గౌడ్,అబ్దుల్ రషీద్,పోలెపాక వెంకన్న,నారాయణ, అంజి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయంలో అగ్ని ప్రమాదం

### షార్ట్ సర్క్యూట్‌తో విలువైన పత్రాలు దగ్ధం
### అగ్ని ప్రమాదం పై పలు అనుమానాలు
### సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు
### పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు
### కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 11 మేజర్ న్యూస్: భూపాలపల్లిజిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు రెవెన్యూ అధికారులు భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు






చేశారు ఈ ప్రమాదంలో బీరువాలో భద్రపరిచిన విలువైన ఫైల్ లు భూసేకరణ పత్రాలు దగ్ధమైనట్లు సమాచారం అర్ధరాత్రి జరిగిన ఘటన పై గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది ఫిర్యాదు చేశారు. దగ్ధమైన పత్రాల్లో కాళేశ్వరం మేడిగడ్డ, సింగరేణి, కేటిపిపీ లో భూముల కు పరిహారం చెల్లించే విలువైన ఫైల్స్ ఉన్నట్లు తెలిసింది అధికారులు మాత్రం సాఫ్ట్ కాఫీలు ఆన్ లైన్ లో భద్రంగా ఉన్నట్లు చెబుతున్నారు. అధికారుల ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పోలీసులు ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై మరోపక్క అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఎవరైనా కావాలనే చేశారా అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి ఈ విషయమై పోలీసు అధికారులను వివరణ కోరగా తమకు ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## విరోధిని మాతగా అమ్మవారు



హనుమకొండ, జూలై 11, మేజర్ న్యూస్ : వరంగల్ మహా నగరంలో పరమ పావనమైన పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంబరీనవరాత్ర మహోత్సవాలలో భాగంగా గురువారం అమ్మ వారు విరోధిని మాత గా భక్తు లకు దర్శనమిచ్చారు. శ్రీ భద్ర కాళి దేవస్థానంలో శాకంబరి నవరాత్ర మహోత్సవాలు గురువారం నాటికి ఆరువ రోజు కు చేరుకున్నాయి. ఉదయం 4 గంట లకు నిత్యా హ్నికం పూర్తి చేసిన పిమ్మట అమ్మవారిని ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి విరోధిని మాత గాను షోడ శీ క్రమాన్ని అనుసరించి వహ్నివాసిని గాను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. విరోధిని నిత్య అమ్మ వారు భక్తులకు శత్రు విజయము కలిగించునని , వహ్ని వాసిని కర్మ ఫల ప్రాప్తి కలిగించుటయే గాక ఐశ్వర్యాభివృద్ధి కలిగించునని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు మంచి నీటి వసతి, ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు ఆలయ ఈఓ కె. శేషు భారతి ఏర్పాటు చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ టౌన్, జూలై 11, మేజర్ న్యూస్: ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని కారల్ మరక్స్ నగర్ లో బుధవారం గ్యాస్ పేలిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ జెడ్పిటిసి తూర్పాటి సారయ్య, నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడుప మహేష్ లు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సారయ్య, మహేష్ లు మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ రెడ్డి పాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాల రెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం జరిగిన గ్యాస్ ప్రమాదంలో తీవ్ర గాయపడినట్టు తెలిపారు. విషయాన్ని వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ దృష్టి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం అభిలాష్ , సౌరం చిన్నయ్య , పల్లకొండ చందు, సౌరం టోనీ ప్రకాశం, అభిషేకం, లింగస్వామి యూత్ నాయకులు కసజ్వాల వినయ్ ,గాదె అఖిల్, తాళ్ల పెల్లి రాకేష్ , నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 11 మేజర్ న్యూస్:చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచి రైతులకు అందు బాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో చిన్న కాళేశ్వరం పనుల పురోగతిపై ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ, మేఘ కంపనీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులలో వేగం పెంచాలని వీరపూర్ చెరువు, మందిరం చెరువు ఆయకట్టు సర్వే పనులను ఆదివారం వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. బీర సాగర్ పంపు హౌస్ లో పంపుల మరమ్మత్తులకు కావలసిన పరికరాలను తెప్పించి పనులు పూర్తి చేసి జూలై మాసం చివరి కల్ల నీటిని ఎత్తి పోసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంప్ హౌస్ ముంపుకు గురికాకుండా చేపట్టిన రక్షణ చర్యల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి నుండి అప్రోచ్ కెనాల్ ద్వారా నీరు రావడానికి ఇసుక తొలగింపునకు మైనింగ్ అధికారులను ఆదేశించడం జరిగిందని, బీర సాగర్ పంప్ హౌస్ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ పనులు పూర్తి అయ్యాయని , గారేపల్లి పంప్ హౌస్ వద్ద నిర్మాణంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ కు కావలసిన ట్రాన్స్ఫార్మర్స్, మెటీరియల్ తెప్పించి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు.రెండు పంప్ హౌస్ ల అప్రోచ్ కెనాళ్లు, ప్రధాన కాల్వలు పూర్తిచేయాలని తెలిపారు.మల్హర్ మండలం రుద్రారం చెరువు కట్ట పనులు,గారేపల్లి పంప్ హౌస్ నుంచి ఆదివారం పేటచెరువు వరకు పైపులైను నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఈ సీజన్ లో మొదటి విడత పనులు పూర్తి చేసి పంటలకు నీరందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఎస్.ఈ మల్చూర్, ఆర్డీవో మంగిలాల్, ఇరిగేషన్ ఈ ఈ యాదగిరి, మహ దేవపూర్, కాటారం తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలు,పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి,జులై11,మేజర్ న్యూస్(సూర్య): జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గ్రామాలు,పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి వనమహోత్సవం కార్యక్రమం, వైద్య ఆరోగ్యశాఖలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు తదితర అంశాలపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయుటకు పక్కా యాక్షన్ ప్లాన్ రూపొందించి, మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలని, నాటిన మొక్కలకు ట్రి గార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకొని మొక్కలను సంరక్షించాలని అన్నారు. జిల్లాలో సూచించబడిన అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరోగ్య సేవలు అందించాలని, వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వాటర్ ట్యాంక్స్, క్లీనింగ్ చేయాలని, డ్రైనేజ్ , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, జిల్లా ప్రధాన వైద్యశాలలో సరి పడ మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని, పంచాయతీరాజ్, మున్సిపల్ , వైద్య ఆరోగ్యశాఖలు అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు, విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు.మండలాల ప్రత్యేక అధికారులు అనునిత్యం సూచించిన అంశాలపై వారికి కేటాయించిన మండలాల్లో తనిఖీలు నిర్వహించి ప్రతిరోజు నివేదికలు సమర్పించాలన్నారు.జిల్లాలోని వసతి గృహాలు ట్రైబల్, ఎస్సీ, మైనార్టీ, బీసీ వెల్ఫేర్, సంక్షేమ హాస్టల్ లో పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఏ శాంత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కళావతి భాయ్, జడ్పీ సీఈఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, విద్యాశాఖ అధికారి రామారావు, బిసి, ఎస్సి, ఎస్టి వెల్ఫేర్ ఆఫీసర్స్ నరసింహస్వామి, బాలరాజు, ఎర్రయ్య, ఎంపీడీవోలు, వైద్యాధికారులు, ఎంపీఓలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# డాటా ఎంట్రీ ఆపరేటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

## రాఘువపట్నం వంతెనను పరిశీలించిన కలెక్టర్

గోవిందరావుపేట, జులై 11 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని పస్రా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల నియామకానికి ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ను పరిశీలించి, అభ్యర్థుల అప్లికేషన్ అక్నానా లెడ్జ్మెంట్ కార్డ్, ఫోటో గుర్తింపు కార్డును పరిశీలించి ఫోటో, వేలిముద్రలను తీసుకొని పరిక్షలకు అనుమతించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి రోజు 24 మంది అభ్యర్థులకు





టైపింగ్ స్కిల్ టెస్ట్ నిర్వహించడం జరుతుందని, 20 మినిట్స్ టైపింగ్ టెస్ట్ లో టైపింగ్ అక్యురసీ తో పాటుగా కి డిప్రెషన్ పర్ మినిట్ ని కొలమానంగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. డాక్టర్ చరణ్, మెడికల్ కళాశాల, కలెక్టరేట్ సిబ్బంది ఆధ్వర్యంలో టెస్ట్ నిర్వహించబడుతుందని ప్రతి ఒక్క క్యాండిడేట్ టైపింగ్ టెస్ట్ రిజల్ట్ ని తనకు చూపించి తన సంతకాన్ని తీసుకున్న తర్వాత నే బయటకి పంపించడం జరుగునని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు కేటాంచిన 13,14, 15వ తేదీలలో టైపింగ్ పరీక్షలకు హాజరు కావాల్సిందిగా కలెక్టర్ కోరారు. అనంతరం రాఘవపట్నం గ్రామ సమీపంలోనీ వంతెనను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే. సత్యపాల్ రెడ్డి, పంచాయతి రాజ్ ఈఈ అజయ్ కుమార్, ఈడిఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.





# చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శనీయం

## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, జులై 11,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శనీయమని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు కడియం శ్రీహరి అన్నారు. డివిజన్ కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పాలకుర్తి కేంద్రంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన క్రమంలో భూస్వాముల ఎదిరించి లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన వీర నారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.ఆమె పోరాటం దేశానికే స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. ఐలమ్మ లాంటి మహనీయుల జీవితాలను





నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎక్కడ తప్పు జరిగిన ప్రశ్నించే ఒరవడిని ప్రజలు అలవర్చుకోవాలని అప్పుడే తప్పులు జరగవని అన్నారు. నియోజకవర్గంలోని మండలాల్లో చాకలి ఐలమ్మ విగ్రహాలతో పాటు కమ్యూనిటీ హాల్లను త్వరలో ఏర్పాటు చేస్తామని టెకీయజేశారు.ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ రజకులంత ఐకమత్యంగా ఉంటూ తమహక్కులను సాధించుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గన్ను నర్సింహులు,గుర్రం రాజు,జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,బెలిదె వెంకన్న,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి,ఇల్లందుల ప్రతాప్, విగ్రహ కమిటీ అధ్యక్షుడు పొన్న భిక్షపతి, సంఘం అధ్యక్షుడు పొన్న ఉపేందర్,ఉపాధ్యక్షుడు పొన్న సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పొన్న రాజశేఖర్, విగ్రహదాత పొన్న రవి,పొన్నరవి, పొన్న పెద్ద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం సరిగా లేకనే రాజకీయ వలసలు

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

### 500 కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

### స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, జులై 11,మేజర్ న్యూస్(సూర్య): బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం సరిగా లేకనే రాజకీయ వలసలు జరుగుతున్నాయని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. గురువారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడరు. గత 10 సంవత్సరాల లో కల్వకుంట్ల కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కేసీఆర్, కేటీఆర్ అహాంకార పూరిత ధోరణితోనే బీఆర్ ఎస్ పార్టీ ఓడిపోయిందని ఆ వైఖరి మార్చుకోకపోతే పార్టీ కనుమరుగౌతుందని హితవు పలికారు.2014కు ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎంత 2024 తర్వాత వారి ఆస్తులు ఎంతో ప్రజల ముందు చెప్పాలని డిమాండ్ చేశారు.వాళ్ళు ఏ కష్టం చేస్తే లక్షల కోట్లు వచ్చాయని ఎద్దేవాచేశారు.తాను టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ గా మార్చవద్దని కేసీఆర్ కు సలహాలు ఇస్తే హేళన చేశారని తెలిపారు. గతంలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ ఎస్ పార్టీలో చేర్చుకుని ప్రతిపక్షమనేది లేకుండా చేసి ఇప్పుడు పునీతులైనట్లు మాట్లాడం సిగ్గుచేటన్నారు.రాజకీయ వలసలు టిఆర్ఎస్ పార్టీ చేస్తే సంసారం, వేరే వారు చేస్తే వ్యభిచారమా అని మండిపడ్డారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగయువతకు ఎన్ని ఉద్యోగలిచ్చిందోచెప్పాలన్నారు. బీజేపీ రాముని పేరుతో రాజకీయం చేస్తుందని విమర్శించారు.ఇచ్చిన హామీల ప్రకారం సీఎంరేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్టఆప్రభుత్వం రైతుకు 2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా త్వరలో అమలు చేస్తుందన్నారు. అసెంబ్లీలో చర్చించి నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్ విడుదల చేస్తుందని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో 500 కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తా నన్నారు.డివిజన్ కేంద్రమైన స్టేషన్ ఘనపూర్ లో అన్ని కార్యాలయాలు ఒకే చోట పని చేసే విధంగా ఇంటిగ్రేటెడ్ డివిజనల్ కార్యాలయాల ఏర్పాటు చేస్తానన్నారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులకై ముఖ్యమంత్రితో పాటు సంబంధిత మంత్రులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.నియోజక వర్గ ప్రజలు తనకిచ్చిన రాజకీయ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని చేసుకుంటానని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ,సోనియా గాంధీ నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు.ఈ సమావేశంలో ఎంపీటీసీ గన్ను నర్సింహులు,గుర్రం రాజు,రజాక్ యాదవ్, మండలా ధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్,జిల్లా కార్య దర్శి చింత ఎల్లయ్య, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న,తోట సత్యం,పెసరు సారయ్య, నాగరబోయిన యాదగిరి,నీరటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కుడా చైర్మన్ ఇనగాల

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 11, మేజర్ న్యూస్: కుడా చైర్మన్ ఇనగాల వెంక్రటాంరెడ్డి గురువారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన సల హాదారు వేం నరేందర్ రెడ్డి, మహ బూబాద్ ఎంపి పొరిక బలరాం నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిన మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదలు తెలిపారు.

## నోఫా ప్రతిభా పురస్కారాలను నాయి బ్రాహ్మణులు విజయవంతం చేయాలి

### జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనేందర్



నెల్లికుదురు జులై 11 మేజర్ న్యూస్ (సూర్య): ప్రతిభగల నాయి బ్రాహ్మణులకు అందించే పురస్కారాలను ప్రతినాయి బ్రాహ్మణులు ప్రోత్స హించాలని మహబూబాబాద్ జిల్లానాయి బ్రాహ్మణ సేవా సంఘవర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్ అన్నారు .గురువారంమండల కేం ద్రంలో మౌనేందర్ మాట్లాడుతూజూలై 14న మహబూబాబాద్ లోనిగంగ పుత్ర భవనంలో నోఫా ఆధ్వర్యంలోప్రతిభగల విద్యార్థులకు,ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతిభాపురస్కారాలు అంది వ్వడం జరుగుతుందని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.202324 సంవత్సరంలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన పదవ తరగతి విద్యార్థులకు, ఇటీవల సాఫ్ట్వేర్ ఉద్యోగం,ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి పురస్కారాలు అందుతాయని,వారి తల్లిదండ్రులకు ఘనంగా సన్మానాలు జరుగుతాయని అన్నారు.నాయి బ్రాహ్మణజిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు,గ్రామ అధ్యక్షులు సంఘబాధ్యులు సహకరించి విజయవంతం చేయాలని అన్నారు.

## దంపతులను హత్య చేసిన ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి

### సిపిఐ ఎంఎల్ మాస్ లైట్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు



చెన్నారావుపేట జూలై 11 (సూర్య మేజర్ న్యూస్): దంపతులను హత్య చేసిన ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైట్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 16 చింతల తండా గ్రామానికి చెందినబానోతు శ్రీనివాస్, సుగుణ దంపతులను గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన ప్రేమోన్మాది మేకల నాగరాజు (బన్ని) తల్వార్ తో అర్ధరాత్రి వేళలో హత్య చేయడం దారుణమన్నారు. అంతేకాక ప్రియురాలు దీపిక, ఆమె తమ్ముడు మదన్ లాల్ లపై దాడి చేయగా హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండడం చాలా బాధాకరమన్నారు.హంత కుడిని పోలీసులు వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించా లని అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.పాలకవర్గాలు పరోక్షంగా ప్రోత్సహిస్తున్న ప్రేమ, అరాచక అశ్లీల సంస్కృతిల వలనే యువత పక్కదారి పట్టి, మాదక ద్రవ్యాలకు బానిసలై ఇలాంటి దారుణాలకు పాల్పడు తున్నారని విమర్శించారు. మాదక ద్రవ్యాలను, అశ్లీల చిత్రాలను వెంటనే అరికట్టాలని ఆయన కోరారు.

## ఘనంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



కాటారం, జులై 11, మేజర్ సూర్య న్యూస్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానంలో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్ కుమార్, జిల్లాల శ్రీశైలం యాదవ్, మంత్రి సునీల్, బొల్లి సూర్య పాల్గొన్నారు.

# పేదింట వెలసిన చదువుల సరస్వతి లావణ్య

### ములుగు జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణిగా నియామకం

### వెంకటాపురం పట్టణానికి వన్నెతెచ్చిన లావణ్య

### పలువురి అభినందనలు





వెంకటాపురం నూగూరు, జులై 11 సూర్య మేజర్ న్యూస్ : కష్టపడి చదువుతేఏదైనా సాధించవచ్చునని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన కోపిరి లావణ్యను పిలువు రు అభినందలు తెలియజేశారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలకేంద్రానికీ చెందిన కోపిరి సమ్మయ్య నాగమణి దంపతుల కుమార్తె అయిన లావణ్య ను ఉద్యానవన శాఖ ములుగు జిల్లా అధికారినిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సంబంధిత నియామక ఉత్తర్వులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులు మీదుగా అందుకుంది. ప్రాథమిక విద్య లో భాగంగా విశ్వ జ్యోతి పాఠశాలలో 5వ తరగతి వరకు వెంకటాపురంలో విద్యను అభ్యసించారు. అనంతరం ఎటపాక లోని నవోదయ పాఠశాల లో పదవ తరగతి, పాలేరు నవోదయ లో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీలో బి.ఎస్.సి. హార్టికల్చర్ చదివారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో రాష్ట్ర స్థాఇలో నాలుగు ర్యాంకు సాధించారు. శిక్షణ అనంతరం ఉద్యానవన శాఖ ములుగు జిల్లా అధికారిణిగా లావణ్య ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియామక పత్రాలను అందజేశారు. ఇష్టపడి చదివితే పేదరికం అడ్డు రాదని నిరూపించిన లావణ్య,జిల్లా అధికారిణి గా నియమిం చడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ములుగు జిల్లా ఉద్యానవన శాఖ అధికారినిగా వెంకటాపురం మండలం పాత్రాపురంలో బుధవారం జరిగిన నాభార్డు కార్యక్రమంలో కే. లావణ్య పాల్గొని మొక్కలు నాటారు జరిగింది . తన స్వగ్రామంలోనే తొలిసారిగా అధికారిక హోదాలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారిణిగా పాల్గొనడంతో అధికారులు పలువురు గ్రామస్తులు అభినంద నలు తెలిపారు.





# న్యాయవాదిపై దాడి హేయమైన చర్య

### భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూనూరు సురేష్ కుమార్

### బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి నిరసన తెలిపిన న్యాయవాదులు



భూపాలపల్లి రూరల్, జులై 11, మేజర్ న్యూస్: న్యాయవాదిపై దాడి చేయడం దురదృష్టకరమని, హేయమైన చర్య అని భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కూనూరు సురేష్ కుమార్ , బల్ల మహేందర్ లు అన్నారు. గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న రవికుమార్ న్యాయవాది పై ఏఎస్ఐ ఉమారెడ్డి దాడి చేసి గాయపర్చి ఇబ్బందులకు గురిచేసిన పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తు న్యాయవాదులు అందరు విధులను బహిష్కరించి జిల్లా కోర్టు ముందు నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, జాయింట్ సెక్రటరీ కీరవేణి, చిరంజీవి, కవిత, ఈసీ మెంబర్స్ రత్నం కిరణ్ ప్రశాంత్ అనిల్ తో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.



## మీడియా మరియు పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలి

### జర్నలిస్టులకు పూర్తి సహాయసహకారాలు అందిస్తాం

### ప్రజలకు, పోలీసులకు మధ్య వారధి మీడియా: ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ ప్రతినిధి,జులై11,మేజర్ న్యూస్ (సూర్య): మీడియా మరియు పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సమావేశం అయ్యారు.ఈ సమావేశం లో ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలో లా అండ్ ఆర్డర్ సమస్యలు , అసంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుట్కా, గుడుంబా, బెల్లం లాంటి అక్రమ రవాణా అరికట్టడం, రోడ్డు ప్రమాదల నివారణకు చర్యలు, మైనర్స్ రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, గంజాయి మత్తులో యువత, భూ దందాలు, ఆందోళనలకు గురిచేసే రౌడీ షీటర్ల పై చర్యలు, లని పలు అంశాలపై చర్చించడం జరిగింది.మీడియా సహాయసహకారాలతో ప్రజలలో అవగాహనా కల్గించి మార్పు తీసుకొని రావచ్చని ఎస్పీ అన్నారు. ప్రజలకు పోలీసులకు మధ్య వారధి గా మీడియా వ్యవస్థ పని చేయాలనీ అన్నారు.అలానే జిల్లా ఎస్పీ మీడియా నుండి కొన్ని సలహాలు, సూచనలు స్వీకరించారు.త్వరలోనే మీడియా మరియు పోలిస్ మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించాలని ఎస్పీ కోరారు.మీడియా తో స్నేహపూర్వ వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ గారికి ధన్యవాదాలు తెలిపారు.



# అభివృద్ధి రుణం ప్రజాప్రతినిధుల పాలిట(యమ)పాశం

-తనువు చాలిస్తున్న తాజా మాజీలు

-తెచ్చిన అరువుకు ప్రాణాలే ఎరువు

-ఊ(పి)రిడిస్తున్న ఊరిసేవకులు

-సర్పంచ్, ఎంపిటిసిల పరేషాన్

-ఊరికోసం అప్పులు...బిల్లులు రాక తిప్పలు

లక్షల్లో పెండింగ్ బిల్లులు

సర్పంచ్ లకు,ఎంపిటిసిల గౌరవ వేతనం గంగపాలు

ప్రజా ప్రభుత్వం లో పంచాయతీ ఉద్యోగుల పస్తులు

వడ్డీలకు తెచ్చి గ్రామాల అభివృద్ధి

సంవత్సరాల తరబడి బిల్లుల పెండింగ్

పెట్టుబడి తడిసిమోపెడు.... పాత కొత్త ప్రభుత్వాల తీరుతో

వామ్మో రాజకీయమా.... పేరుకోసం పోతే ప్రాణమే పోతాంది

రాజకీయాలంటేనే జంకుతున్న నాయకులు

మహబూబాబాద్ ప్రతినిధి జూలై 11, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పంచాయతీ నిధులు కాస్త వెనుకో ముందో వస్తాయన్న ఆశతో సర్పంచ్ లు, ఎంపిటిసిలు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశారు. సంవత్సరాలు గడుస్తున్నా తెచ్చిన అరువుకు మిత్తి కట్టలేక సర్పంచ్‌లు ఎంపిటిసిలు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు.ఒక్కొక్కసర్పంచ్, ఎంపిటిసిలకు ఇరవై నుండి యాభై లక్షల వరకు పెండింగ్ బిల్లులు రావాలని తెలిపారు.కొందరు ప్రజాప్రతినిధులు తెచ్చిన అరువుకు తమ ప్రాణాలనే ఎరువుగా వేస్తున్నారని వాపోతున్నారు. సర్పంచ్ లు గా , ఎంపిటిసి లు గా ఎన్నికయ్యామనే సంబురమే మిగిలిందని తాజా మాజీలు వాపోతున్నారు..తమపై ప్రజలనమ్మకాన్ని ఆరు నూరైనా నిలుపుకోవా లనుకున్నాం. ఆ మాట కోసం అప్పులు తెచ్చి, సాధ్య మైన మేర సమస్యలు పరిష్కరించామని, నిధులు సమయానికి లేకున్నా అభివృద్ధి పనులు ,ప్రభుత్వం నిర్దేశించిన పనులు పూర్తి చేశామంటున్నారు ఎనుకో ముందో వస్తాయనుకున్న బిల్లులు సంవత్సరాలు గడుస్తున్నా రాక పోగా, పదవి కాలం పాయె, తెచ్చిన అప్పులు, వడ్డీలు గుదిబండ లు అయ్యాయి .కొన్ని గ్రామ పంచాయతీల్లో రెండు సంవత్సరాలు దాటిన చేసిన పనులకు బిల్లులు రాక అప్పులు తీర్చలేక అనేక మంది మాజీ సర్పంచులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టు మిట్టాడుతున్నారని వారన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నచందంగా గొప్పలు చెప్పుకోవడం తప్ప ఒరిగేదేమీ లేదని వారు వాపోతున్నారు. గత ప్రభుత్వం చిన్న చిన్న గ్రామాలను తండాలను పంచాయతీలను ఏర్పాటు చేసింది. ఎక్కువశాతం కూలి,నాలీలే ఎక్కువ ఉండే పల్లె ప్రజలనుండి పన్నుల రూపంలో వచ్చే నిధులు శూన్యం. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల నుండి వచ్చే నిధు లే శరణ్యం గా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా పోటీ పడి పనులు చేసినా ఇప్పటి వరకు బిల్లులు రాకపో వడం తో తెచ్చిన అప్పులు తీర్చలేక అనేక ఇబ్బందు కు పడుతున్నామని అప్పులు పెట్టిన వారు వత్తిడి తెస్తున్నారని వాపోతున్నారు. తాజా మాజీ సర్పంచులలో అత్యధికులు వ్యవసాయం చేసుకునే వారే కావడంతో, ఇప్పుడు ఖరీఫ్ సీజన్ ప్రారంభమవడంతో పెట్టుబడికి నానా ఇబ్బందులు పడుతున్నారు.గత అప్పులు ఇప్పుడు వారి పెట్టుబడులకు ప్రతిబంధకాలు అయ్యాయి. దీంతో వారు తీవ్ర మానసిక క్షోబకు గురై ఆత్మహత్య లే శరణ్యం గా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామాభి వృద్ధికి చేసిన అప్పుల వత్తిడి వల్ల జిల్లా లో మరెంతో మంది తీవ్ర మైన వత్తిడిలో వున్నట్లు పలువురు తెలుపుతున్నారు. ఇది ఇలావుండగా సుమారు 6 నెలలుగా గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు రావడం లేదు, గ్రామపంచాయతీ లో పాలన పడకేసింది, పారిశుద్ధ్య పనులు ఆగిపోయాయి. మహబూబాబాద్ జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లి చూసిన ఇవే సమస్యలు. సర్పంచుల కాలం పూర్తయి సుమారు ఐదు నెలలు అవుతున్న ఎంపిటిసి పదవి కాలం ముగిసిన,కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలవు కావస్తున్న బిల్లులు రాక కష్టాల పాలు అవుతున్నామని ఆవేదన వారిలో వుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలని వేడుకుంటున్నారు. ఒక్కొక్క సర్పంచుల, ఎంపిటిసి లకు 20 నుండి 50 లక్షల వరకు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు.

### అంతా స్పెషల్?..

ప్రభుత్వ ఆదేశాలతో పల్లెల్లో ప్రత్యేక అధికారులు బాధ్యతలు చేపట్టారు. ఐదేళ్లపాటు గ్రామాల్లో ప్రజలతో మమేకమై పనిచేసిన సర్పంచులు, ఎంపిటిసిలు ఇక మాజీలుగా మిగిలారు. గతంలో గ్రామాల్లో ఏ పని ఉన్న సర్పంచుల వద్దకే ప్రజలు పరుగులు పెట్టేవారు. తాగునీరు, వీధి దీపాలు, పింఛన్లు, మురుగు కాలువలు, రోడ్ల నిర్మాణం ఇలా అన్ని పనులలో వారి పాత్ర ఉండేది. ఎన్నికల నిర్వహించే వరకు పర్సన్ ఇన్చార్జిలుగా తమకు బాధ్యతలు ఇవ్వాలని సర్పంచులు ప్రభుత్వాన్ని కోరినా అనుమతించలేదు. జీతాలు లేక పంచాయతీ ఉద్యోగులు పస్తులుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటు నిధులు లేక పోవడం తో గ్రామాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందిని పలువురు వాపోతున్నారు.

### స్థానిక ఎన్నికలు వాయిదా తంత్రం ఇదేనేమో.

పెండింగ్ బిల్లులు పెండింగ్ లోనే.

సర్కారు పంతం రుణమాఫీ: నిధుల మళ్లింపు.తర్వాతే చెల్లింపు

పెండింగ్ బిల్లులు పెండింగ్ లోనే ఉంచి సర్కారు విపక్షాల సవాలును స్వీకరించి రైతు రుణమాఫీ చేయటానికి సన్నాహాలు చేస్తుంది.ప్రజా ప్రతినిదుల ప్రాణాలు పోతున్న పంతం నిగ్గించుకునే ప్రయత్నమే చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే ఖాళీ ఖజానాతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న సర్కార్ పెండింగ్ బిల్లులు చెల్లించే పరిస్థితిలో లేదు.నిధుల మళ్ళింపు తో రుణమాఫీ కి మార్గం సుగమం అవుతుంది.అయితే బిల్లులు చెల్లించకుండా ఎన్నికలు నిర్వహిస్తే సర్పంచులు నుంచి వ్యతిరేకత వస్తుందని, వారు ఆందోళనకు దిగితే ఇబ్బందులు తప్పవని గ్రహించిన ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేసేందుకే మొగ్గు చూపింది.

### బిల్లులు రాక కష్టాల్లో ఉన్నాం...

**అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశాం ...**

**మాజీ వైస్ ఎంపిపి దొంగలి నర్సయ్య యాదవ్**



గత ప్రభుత్వం లో నేను ఎంపిటిసి గా ఎన్నికైన సమయంలోనే ఎస్డిఎఫ్ సిసిరోడ్లు అధికారుల ఆదేశాల ప్రకారం అభివృద్ధి పనులు చేశాను. ప్రభుత్వం మారిన ఇప్పటివరకు చేసిన పనులకు బిల్లులు రాలేదు. అప్పులు తీసుకొచ్చి పనులు చేస్తే వడ్డీలు చెల్లించలేక పోతున్నామని ఆయన అన్నారు . ప్రతి ఎంపిటిసి ,సర్పంచ్ లకి ఇవే కష్టాలు ఉన్నాయని ఆయన అన్నారు.

### తెచ్చిన అప్పులతో సతమతవుతున్నాం

**పెండింగ్ బిల్లులు చెల్లించాలి.**

**కొత్తూరు సి మాజీ సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి**



మన ఊరు మన బడి , స్మశాన వాటిక, అభివృద్ధి పనులతో పాటు గ్రామపంచాయతీ సంబంధించిన ఖర్చులు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పనులు సుమారు 30 లక్షల పైచిలుకు బిల్లులు రావాలని ఒక్క రూపాయి కూడా రాలేదని ఆయన అన్నారు. అప్పులు సుమారు 20 లక్షల దాకా ఉన్నాయి వాటికి వడ్డీలు చెల్లించలేక పోతున్నా. ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసిన పనులకు పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలి.

### బిల్లులు రాక కష్టాల్లో ఉన్నాం ...

**మాజీ సర్పంచ్ మూడు అరుణ శ్రీను. ( తులిస్య తండ)**



గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధికి శక్తివంచనలేకుండా పనిచేసామన్నారు. సిసిరోడ్లు, క్రీడాప్రాంగణం,క్రిమిటోరియా,సానిటైజింగ్ అభివృద్ధి పనులకు అప్పులు తీసుకొచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగింది. గత ప్రభుత్వం చేసిన పనులకు నిధులు మంజూరు చేయలేదు. తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నాం. ఈ ప్రభుత్వమైనా మా బిల్లు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

### పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**గౌరవ వేతనాన్ని ఖాతాల్లో జమ చేయాలి**

**తేజావత్ భోజ్యానాయక్,సిరోల్ మాజీ ఎంపిటిసి :**



ఎంపిటిసి లకు ఇచ్చే గౌరవ వేతనం గత ప్రభుత్వం నెలనెలా జమ చేసేది.కాని నూతన ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వకుండా జాప్యం చేసి , తుదకు ఇస్తుందో గౌరవ వేతనాన్ని గంగపాలు చేస్తుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# దైవ సన్నిధిలోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది

**శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి**

**సన్నూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో రంగాచార్యుల విగ్రహాన్ని ఆవిష్కరించిన చిన్న జీయర్ స్వామి**

**హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లిదయాకర్ రావు... పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి**

రాయపర్తి (మేజర్ న్యూస్ సూర్య): నిత్యం దైవారాధన చేయడం వలన దైవ సన్నిధిలో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారుఅన్నారు మండలంలోని స్వయం వక్త శ్రీ సున్నూరు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధి దాత దివంగత మోటుపల్లి రంగాచార్య స్వామి వారి విగ్రహాన్ని గురువారం చిన్న జీయర్ స్వామి వారిచేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డిలు హాజరై కార్యక్రమాన్ని తిలకించారు విగ్రహ ఆవిష్కరణ అనంతరం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో భగవంతుడు లీలమై ఉంటారన్నారు ప్రతిరోజు దైవారాధన చేయడం వలన ఆ యొక్క వ్యక్తులు మానసిక ప్రశాంతత నెలకొని శాంతియుతంగా ఉంటారన్నారు ప్రతి గ్రామానికి బడి గుడి ఎంతో అవసరం అన్నారు మోటుపల్లి రంగాచార్య స్వామి వారు ఆలయ అభివృద్ధి



కోసం ఎంతో కృషి చేశారన్నారు వారి సేవలు మరువలేనివి అన్నారు ఆలయ అభివృద్ధికి పాల్పడిన ప్రతి ఒక్కరికి ఆశీర్వచనాలు అందజేశారు ఆ



భగవంతుని ఆశీర్వాదం తోడు నీడఎల్లప్పుడూ వారికి ఉంటుందన్నారు ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భక్తులకు భవద్గీత సారాంశం వివరించి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు జీయర్ స్వామి వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ఆలయంలో జీయర్ స్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ల తో పాటు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ రవీందర్ రెడ్డి సతీష్ రెడ్డి మంద యాకోబు రెడ్డి గోపాల్ రెడ్డి జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

### పారిశుధ్య పనులు మెరుగుపరచాలి

### భక్తులకు ఇబ్బందులు తలెత్తద్దు: కలెక్టర్ దివాకర టి. ఎస్

తాడ్వాయి జులై 11మేజర్ న్యూస్ సూర్య: మేడారం అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.మేడారంలోని ఐటిడిఏ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి, పారిశుధ్యంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ,అదనపు కలెక్టర్



రెవిన్యూ సిహెచ్ మహేందర్ జిలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మేడారం గ్రామంలో,సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల వివరాలు,వాటి స్థితిగతులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సెలవు రోజుల్లో దర్శనానికి వచ్చే భక్తుల



సంఖ్య పెరుగుతుందని అన్నారు.ఆలయ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయా లని, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం, క్యూ లైన్



లు మంచే పరిసరాలు పరిశీలించారు. చిలుకలగుట్ట, జంపన్నవాగు, మ్యూజియం, కొంగలమడుగు, రెడ్డిగూడెం లను కలెక్టర్ సందర్శించి రెడ్డిగూడెం లో ఉన్న 28 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కే. సత్యాపాల్ రెడ్డి,మేడారం దేవాలయం ఈ ఓ రాజేందర్, ఆర్ అండ్ బి, పి ఆర్, ఆర్ డబ్లు ఎస్ ఇంజనీరింగ్ అధికారులు, తహశీల్దారు రవీందర్,ఎం పి డి ఓ సుమన వాణి,ఎంపిఓ, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి నుండి యువతను కాపాడుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 11, మేజర్ న్యూస్: మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా ట్రై సిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు, వినియోగం జరిగే ప్రాంతాల వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు ఇప్పటి వరకు వరంగల్ గంజాయికి సంబంధించి నమోదైన కేసులు, పట్టుబడిన స్మగ్లర్లు, గంజాయి వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ల వారిగా అడిగి తెలుసుకోవడంతో పాటు గంజాయి కట్టడికై తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా వల్ల భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతో మంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని ఇలాంటి యువత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయితో ఇతర మత్తు పదార్థాలను గతంలో విక్రయాలు, రవాణా కు పాల్పడిన నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా కొనసాగించాలన్నారు. గంజాయి నియంత్రణకై నార్కోటిక్ విభాగం అధికారుల సహకారం తీసుకోవాలని, మనందరం సమన్వంతో పనిచేస్తూ భవిష్యత్తులో వరంగల్ కమిషనరేట్ ను గంజాయి రహిత కమిషనరేట్ గా మారుద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సమావేశంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీ లు జితేందర్ రెడ్డి, మధుసూదన్, సైదులు, దేవేందర్ రెడ్డి, తిరుపతి, భీమ్ శర్మ,, తిరుమల్ డేవిడ్ రాజుతో పాటు ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు, నార్కోటిక్, సిసిఆర్బి, అధికారులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి

### పాఠశాల ఆవరణలో వ్యర్థాలు, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రం చేయాలి

### డిజిటల్ బోధన తరగతులు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ జులై 11 మేజర్ న్యూస్ సూర్య :విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ,విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలు అందించాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో చింత, ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ వంటి మొక్కలు నాటించాలన్నారు. 9వ తరగతి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ టివిని పరిశీలించారు. డిజిటల్ టివి ద్వారా విద్యార్థులు పాఠాలు వినేందుకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని 10 పాఠశాలలో 10 టివిలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా విద్యాబోధన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన చేయాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో మరమ్మతు పనులను అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపట్టిన మౌలిక సదుపాయాల కల్పన పనులు ప్రారంభించి మూడు నెలలైనా ఎందుకు పూర్తి చేయలేకపోయారని, తక్షణమే పూర్తి చేయువిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.



అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం చేశారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని, వారంలో మూడు రోజులు కోడిగుడ్లు అందించాలని ఆయన సూచించారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంన్నాయని, మున్సిపల్ చట్టం ప్రకారం పరిశుభ్ర చేపించు బాధ్యత మున్సిపాలిటీదేనని, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ఆవరణలో వ్యర్థాలను, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్ర చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ

### ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల పరిశీలన

చెన్నారావుపేట జూలై 11 సూర్య మేజర్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ అన్నారు. చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పాఠశాలలో నిర్మాణంలో ఉన్న భవనాలు త్వరలోనే పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. తాత్కాలికంగా రెండు నెలలు పాఠశాలను మూసి ఉన్న ఎస్సీ సంక్షేమ హాస్టల్ కు గాని, రైతు వేదికలో గాని ఏర్పాటు చేయాలని ప్రతిపాదన తల్లిదండ్రులు, గ్రామ పెద్దల ముందు ఉంచారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు మాట్లాడుతూ హాస్టల్ గ్రామానికి చివరగా ఉందని అందులో ఎక్కువ శాతం పాములు, తేళ్లు విషపురుగులు ఎక్కువ తిరుగుతున్నాయని రైతు వేదికలో కనీస సౌకర్యాలు లేవని మరియు చెరువుకు దగ్గర ఉంటుందని కాబట్టి ఈ రెండు నెలలు మా పిల్లలను ఈ పాఠశాలలోనే విద్య బోధించాలని భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేసే విధంగా నిధులు కేటాయించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు సమక్షంలో జరిగిన తీర్మానాన్ని రాతపూర్వకంగా ఇవ్వాలని సూచించారు. అనంతరం తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చిన్న చిన్న సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చూస్తామని ఆయన



అన్నారు. స్థానిక మండల ఎంపీడీవో దయాకర్ తో ఫోన్ లో మాట్లాడి పాఠశాలలో పరిసరాలను గ్రామపంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించాలని వారికి సూచించారు. పాఠశాలలో బురద కాకుండా మొరం పోయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఈఓ, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి. భాషమియా, కార్యదర్శి పరికి మధుకర్, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, గొల్లపల్లి స్వామి, ప్రశాంత్, మడ్డి కుమారస్వామి, గర్నపెళ్లి రాజు, పులి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

### నాటు సారాయి స్వాధీనం..

### బెల్లం పానకం ధ్వంసం: ఎస్ఐ ఎం.వంశీధర్



కేసముద్రం, జూలై 11, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కాట్రపల్లి గ్రామంలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 25 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎస్ఐ వంశీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వంశీధర్ మాట్లాడుతూ.. నాటు సారాయి తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అన్నారం పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన



కేసముద్రం,జూలై 11, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం,అన్నారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు మడుపు రవీందర్, ఉపాధ్యాయులు వట్నాల సత్యనారాయణ ఆధ్వర్యం లో పాఠశాల విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటన నిర్వహించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కెనాల్, వ్యవసాయ మార్కెట్, పోస్టాఫీసు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,సంత , పోలీస్ స్టేషన్, డీసీసీబీ బ్యాంక్,మండల విద్యా వనరుల కేంద్రమును సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంస్థలు ప్రజలకు, దేశాభివృద్ధిలో ఏవిధంగా ఉపయోగపడుతున్నాయి అనే వివరాలను ప్రధానోపాధ్యాయులు మడుపు రవీందర్, ఉపాధ్యాయులు బత్తుల శ్రీధర్, శ్రీనివాసశర్మ, సోనీ,ఉల్లి స్వప్న విద్యార్థులకు వివరించారు.

## జిల్లాలో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి

### డిఈఓ కు వినతి పత్రం అందజేసిన పీఆర్టీయు

### జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ



మహబూబాబాద్, టౌన్, జులై 11, మేజర్ న్యూస్ (సూర్య): మహబూ బాబాద్ జిల్లాలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో అవసరం ఉన్న చోట ఉపాధ్యాయులను వెంటనే సర్దుబాటు చేయాలని పీఆర్టీయు టీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అన్నారు. ఈ మేరకు వర్క్ అడ్జస్ట్ మెంట్ కింద ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావుకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంకా బద్రి నారాయణ మా ట్లాడుతూ.. జిల్లాలోని అనేక ఉన్నత పాఠశాలలలో గణితం, ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ బోధించుటకు ఉపాధ్యాయులు లేరని, అనేక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నదని అన్నారు.జిల్లాను యూనిట్ గా తీసుకొని అవసరం ఉన్నచోట వెంటనే ఉపాధ్యాయులను నియమించాలని డీఈఓ పి.రామారావుకు సంఘం జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

మహాదేవపూర్ జులై 11 మేజర్ న్యూస్ సూర్య: బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం ను పురస్కరించుకొని మహాదేవపూర్ మండల కేంద్రంలో కేకు కట్ చేసి, మిఠాయి లు పంచి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భవిష్యత్తు లొ ఇంకా ఉన్నత పదవులను కేంద్ర మంత్రి బండి సంజయ్ పొందాలని , ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకో వాలని బిజెపి శ్రేణులు అన్నారు. ఈ కార్యక్రమంలొ బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి, మహాదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మాజీ అధ్యక్షులు శ్రీమాన్,అడప లక్ష్మి నారాయణ, ఐలయ్య యాదవ్,కొక్కు శ్రీనివాస్,బీజేపీ యూత్ అధ్యక్షులు మనోజ్,దుర్గం తిరుపతి,గోగుల రాజేశ్, అజ్మీరా వేణు నాయక్,బీజేపీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల బీఆర్ఎస్ ఇన్చార్జిగా జోడు శ్రీనివాస్



కాటారం, జూలై 16, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్చార్జిగా జోడు శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు మంథని నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పుట్ట మధుకర్ ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. కాటారం మండల బీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న జోడు శ్రీనివాస్ ను ఇన్చార్జిగా నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## దుర్గయ్యకు ఘన సన్మానం




మహాదేవపూర్ జులై 11 ,మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి మంచినీళ్ల దుర్గయ్యకు శాలతో సత్కరించి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ దళిత వర్గాల నుండి రాజకీయంగా నిలదొక్కుకుంటూ అన్నారం గ్రామంలో గ్రామ సర్పంచిగా, ఎంపీటీసీగా గెలుపొంది ప్రజా పక్షంలో ప్రజలకు తనదైన శైలిలో సేవలు అందించి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్నందున గర్వించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. మండల కేంద్రంలో దళితులపై వివక్ష చూపిస్తున్న తీరును ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సహించేది లేదని, గత పది రోజుల క్రితం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వేసిన శిలాఫలకాల్లో మండలంలోని దళిత నాయకుల పేర్లు లేకపోవడం వారి యొక్క అహంకారానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు.మండల అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర వహిస్తున్న దళిత వర్గాలపై వివక్షతగదని వెంటనే శిలాఫలకాలపై ఉన్న పేర్లతో సహా దళితుల పేర్లు తప్పకుండా వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు .లేని పక్షంలో ఈ వివక్షని సహించేది లేదని సురేష్ మాదిగ హెచ్చరించారు. అనంతరం దళిత నాయకులు ధర్మయ్య, జక్కయ్య, తోటి చర్ల దుర్గయ్యమాట్లాడుతూ మండల కేంద్రంలో మంచినీళ్ల దుర్గయ్య అంచలంచెలుగా ఎదిగి ఉన్నత స్థానంలో ఉండాలని రాబోవు రోజుల్లో మరెన్నో పదవులు చేపట్టాలని పేర్కొన్నారు. సామాజిక ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘాల్లో పనిచేస్తూ గ్రామ సర్పంచి, ఎంపిటిసిగా పదవులు చేపట్టి ఎన్నో సామాజిక కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. దళితులకు అండగా ఉంటూ ఎవరికైనా సమస్యలు ఎదురైనప్పుడు పెద్దదిక్కుగా నిలబడ్డారని, రాబోవు రోజుల్లో దళిత సంఘాలతో పాటు ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా మంచినీళ్ల దుర్గయ్య మాట్లాడుతూ సమాజంలో వివక్ష సహించేది లేదని తాను ఏ పార్టీలో ఉన్న బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. తన సేవను గుర్తించి సన్మానించినందుకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోతే సమ్మయ్య, తూటిచర్ల దుర్గయ్య, నల్ల బూగ ధర్మయ్య, తారాచంద్, లింగాల కోటి, బెల్లంపల్లి ప్రవీణ్, చింతకుంట్ల సదానందం, కొలుగూరి శ్రీకాంత్, చింతకుంట్ల సాయి, కొలుగూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లలో పురోగతి అవసరం

## నగర మేయర్ గుండు సుధారాణి

## రెవెన్యూ అధికారులతో పన్నుల సేకరణపై సమీక్షించిన మేయర్



వరంగల్ టౌన్, జూలై 11, మేజర్ న్యూస్: పన్ను వసూళ్లలో పురోగతి అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ల తో రెవెన్యూ సంబంధిత అంశాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థ వంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం పన్ను వసూళ్ల శాతం తగ్గిందని, పన్నుల వసూలు పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం నీటి పన్నులు 70 శాతం వసూళ్లు జరిగేవని, గత సంవత్సరం 40 శాతం మాత్రమే నీటి పన్ను వసూళ్లు జరిగాయని, పన్నుల వసులుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 10 లక్షల జనాభా ఉన్న నగరం లో కేవలం ఏడు వందల కమర్షియల్ నల్లా కనెక్షన్ లు ఉండడం సరికాదని, ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకొని కమర్షియల్ నల్లా లను గుర్తించాలని ఆదేశించారు. నూతన అసెస్మెంట్ లను గుర్తించి బల్దియా ఆదాయం పెరిగేలా చొరవ చూపాలని, నగరం లో ఉన్న ఖాళీ ప్రాంతాలకు వి ఎల్ టి (వేకెంట్ ల్యాండ్ టాక్స్)విధించి వసూళ్లు జరిపేలా చూడాలని ఆదేశించారు. మునిసిపల్ నిర్మాణాల్లో అద్దెకు కేటాయించిన దుకాణాల్లో క్రమం తప్పకుండా అద్దె లు వసూళ్లు చేయాలని అన్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సి జీ జీ) లో గల సాంకేతిక త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. బల్దియా నుండి అనుమతులు తీసుకోకుండా అనధికారిక నిర్మాణాలకు ఇంటి నంబర్ లు ఇవ్వరాదని, అన్ని ధ్రువ పత్రాలను పరిశీలించిన తర్వాత అవసరం మేరకు క్షేత్ర స్థాయి లో పరిశీలన జరిపి అన్ని సరిగా ఉన్నాయని నిర్ధారణ జరిగాక మాత్రమే ఇంటి నంబర్ లు మంజూరు చేయాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ లను మేయర్ ఆదేశించారు. రెవెన్యూ అధికారులు ఇట్టి అంశాల పై పర్యవేక్షణ జరపాలని అన్నారు. కార్యక్రమం లో ఇన్చార్జి అదనపు కమీషనర్ కృష్ణా రెడ్డి డిప్యూటీ కమీషనర్ రవీందర్, రెవెన్యూ అధికారులు యూసుఫోద్దీన్ సుదర్శన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దు

## పసర ఎస్ఐ అచ్చ కమలాకర్



గోవిందరావుపేట, జూలై 10 (మేజర్ న్యూస్ సూర్య): అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని పసర ఎస్సై అచ్చ కమలాకర్ సూచించారు. గురువారం పసర ఎస్సై అచ్చ కమలాకర్ తమ సిబ్బందితో కలిసి పసర పరిధి లోని టేకుల కుంట గుత్తికోయ గూడెం ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై అక్కడి వారితో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకుడదని, కొత్త వ్యక్తులు తమ గ్రామంకు వస్తే తమకు సమాచారం అందించాలని తెలియచేసారు. చట్ట వ్యతిరేక మైన కార్యకలాపాలకు పాల్పడిన, సహకరించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతే కాకుండా అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వర్షకాలం దృశ్య వరదలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించటం కల్పించారు. అంతేకాకుండా వారి ఆరోగ్యం గురించి ఇతరత్రా రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించటం జరిగింది.




# విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలి

## ర్యాగింగ్‌కు చోటివ్వకూడదు

## సీనియర్ సివిల్ జడ్జి , న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి



భూపాలపల్లి రూరల్ జూలై 11 మేజర్ న్యూస్ సూర్య: విద్య నేర్చుకోవడం తోపాటు చక్కని క్రమశిక్షణతో ముందుకు సాగాలని జయశంకర్ భూపాల పల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి , న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సోదర భావంతో, స్నేహపూర్వక వాతావరణంలో చదువులు కొనసాగించాలని అన్నారు. తోటి విద్యార్థులతో ర్యాగింగ్ చేయడం చట్టం ప్రకారం నేరమని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ ను అలవాటు చేసుకోకూడదని అన్నారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపకూడదని తెలిపారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే జీవితాలు విచ్ఛిన్నం అవుతాయని తెలిపారు. ఎవరికైనా ఆపద ఎదురైన జిల్లా న్యాయసేవాధికార సంస్థ వారికి అండగా ఉంటుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక , న్యాయవాది మచ్చ వసంత , అధ్యాపకులు, విద్యార్థులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలపై ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు జరిమానా

## వరంగల్ డిఆర్డిఓ కౌసల్య దేవి



చెన్నారావుపేట జూలై 11 (సూర్య మేజర్ న్యూస్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన అక్రమాలపై పనుల పట్ల అలసత్వం వహించిన ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల పై జరిమానా విధించినట్లు వరంగల్ డిఆర్డిఓ కౌసల్యాదేవి గురువారం తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 1 ఏప్రిల్ 2023 నుండి 31 మార్చి 2024 వరకు మండలంలోని 30 గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ బృందం సభ్యులు జూన్ 20 నుండి 30వ తేదీ వరకు సామాజిక తనిఖీలు నిర్వహించి గ్రామాలలో గ్రామసభలను పూర్తి చేశారన్నారు. అనంతరం తుది నివేదికను ఈనెల 9వ తేదీన మంగళవారం చెన్నారావుపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదికలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు వెల్లడించినట్లు తెలిపారు. ఆ నివేదికల ఆధారంగా ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఉపాధి హామీ ఎపిఓ అరుణకు రూ.500, ఈసీ కిషోర్ కుమార్ కు రూ.351, టెక్నికల్ అసిస్టెంట్ సురేందర్ కు రూ.1947, టెక్నికల్ అసిస్టెంట్ రాజుకు రూ. 2318, టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ సింగ్ కు రూ.2000, ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీదేవికి రూ.671, ఉప్పరపల్లి ఎఫ్ఏ రమేష్ కు రూ.1000, బోజేర్వు ఎఫ్ఏకు రూ.1500, ఎల్లాయ గూడెం ఎఫ్ఏ వసంతకు రూ.500, కోనాపురం ఎఫ్ఏ రాజయ్యకు రూ.500, లింగాపురం ఎఫ్ఏ రమేష్ కు రూ.289, తిమ్మరాయిని పహాడ్ ఎఫ్ఏ శ్రీదేవికి రూ.319, జల్లి ఎఫ్ఏ సురేష్ కు రూ.596, ఉప్పరపల్లి పంచాయతీ కార్యదర్శి షకీల్ అహ్మద్ కు రూ.4 వేల 467, ఖాదర్ పేట పంచాయతీ కార్యదర్శి వీరన్నకు రూ.2000, సూర్యాపేట తండా పంచాయతీ కార్యదర్శి భరత్ కు రూ.2204, గొల్లపల్లె పంచాయతీ కార్యదర్శి జ్యోతికి రూ.1000, గొల్లభామ తండా పంచాయతీ కార్యదర్శి సంతోష్ కు రూ.824, భోజేర్వు పంచాయతీ కార్యదర్శి స్వరాజ్యంకు రూ.1000, పుల్లయబోడు తండా పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కు రూ.500, బాపునగర్ పంచాయతీ కార్యదర్శి మాలతికి రూ.196, 16 చింతల తండా పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ కు రూ.500, కోనాపురం పంచాయతీ కార్యదర్శి రాజుకు రూ.1100, లింగాపురం పంచాయతీ కార్యదర్శి శ్వేతకు రూ.290, ధర్మ తండా పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కు రూ.154, తిమ్మరాయిని పహాడ్ పంచాయతీ కార్యదర్శి మమతకు రూ.319, జల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ కు రూ.596, ఎల్లాయగూడెం పంచాయతీ కార్యదర్శి అవినాష్ కు రూ.1000 జరిమానా విధించినట్లు ఆమె వివరించారు. ఈ డబ్బులను వెంటనే తిరిగి చెల్లించాలని ఆమె కోరారు. అలాగే ఖాదర్ పేట, సూర్యాపేట తండా, కోనాపురం, జల్లి గ్రామాలలో 1 లక్ష 23 వేల 896 రూపాయలకు సంబంధించిన పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆమె సూచించారు.

# ఘనంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

స్టేషన్ ఘనపూర్,జులై 11,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా గురువారం చిల్పూర్ మండల కేంద్రంలో బీఆర్ ఎస్ పార్టీ జిల్లాయువజన నాయకులు కేశిరెడ్డి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నాయకులు చిల్పూర్ గుట్టపై గల శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేరుమీద అర్చన చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి పల్లాకు శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ కు నమ్మినబంటుగా ఉంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏకైక





బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుకగా నిలబడిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అని కొనియాడారు.ఆ భగవంతుని కృపతో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని రాకేష్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు నారగొని రవిచందర్,తాజా మాజీ సర్పంచ్ ఉద్దెమారి రాజ్ కుమార్,మాజీ మార్కెట్ డైరెక్టర్ బత్తుల రాజన్ బాబు,నాయకులు జనగాం యాదగిరి, నోముల సాయిచరణ్ రెడ్డి,తాళ్లపల్లి జగన్నాధం,బత్తిని శ్రీను,రంగు రవి,నారగొని రాజు తదితరులు పాల్గొన్నారు.